## లోక కళ్యాణార్థం శ్రీ రాజశ్యామల ఉత్సవం



- ఈనెల 19 నుండి శ్రీ రాజశామల నవరాత్రి ఉత్సవాలు
- శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్





ఆదివారం 18 జనవరి 2026 పేజీలు : 10


# సత్తా చాటేదేవరు



- మెదక్ మున్సిపల్ ఛైర్పర్సన్ గా బీసీ మహిళ..
- మహిళా జనరల్ ఛైర్పర్సన్ లుగా నర్సాపూర్, రామాయంపేట, తుప్రాన్
- గతంలో అన్నిస్థానాలు బిఆర్ఎస్ వే

మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి)

పురపోరు లో సత్తా చాటేందుకు ప్రధాన పార్టీ లు సై అంటున్నాయి. ఇటీవల జరిగిన పంచా యితి ఎన్నికల్లో పార్టీల గుర్తు లేకపోవడంతో ఎవ్వరూ గెలిచినా మా వారే అంటూ గొప్పలకు పోయిన పార్టీలన్నింటికి ఎవరేంటో తేలిపోయే సమయం ఆసన్న మైంది. జిల్లాలోని రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ తో పాటు మెదక్ మున్సిపాలిటీలకు రిజర్వేషన్ లను అధికారులు ఖరారు చేశారు. ఇప్పటి వరకు జరిగినవి ఒక లెక్క ఇప్పటి నుండి ఒక లెక్క అన్న చందంగా మునిసిపల్ పోరు అత్యంత ప్రతిష్ఠాత్మకం కానుంది. అన్నీ పార్టీలకు జీవన్మరణ సమస్య గా మారిన పురపోరులో సత్తా చాటేందుకు అన్ని పార్టీలు వ్యూహా లకు పదును పెడుతున్నారు. ఎట్లా చూసినా మార్చి నెల చివరి లోగా మునిసిపల్ ఎన్నికలు జరుగ నుండటంతో ఎలాగైనా సత్తా చాటేందుకు ప్రధాన పార్టీలన్నీ సిద్ధమవుతున్నాయి. జిల్లాలోని నాలుగు మునిసిపల్ స్థానాలనూ గతంలో బీఆర్ ఎస్ పార్టీ చేజిక్కించుకుంది. అయితే 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం, బిజెపి కేంద్రంలో అధికారంలో ఉండటమే కాకుండా ఏకంగా ఎనిమిది పార్లమెంట్ స్థానాల్లో జయకేతనం ఎగురవేసింది. అందులో మెదక్ పార్లమెంటు కూడా ఉంది. ఇటీవల జరిగిన పంచాయితి ఎన్నికల్లోనూ నర్సాపూర్ మినహా ఎక్కడా కూడా బీఆర్ఎస్ పార్టీ అనుకున్న స్థాయిలో సత్తా చూపలేకపోయింది. అయితే పంచాయితి ఎన్నికల్లో గతంలో ఎప్పుడు లేని విదంగా కాంగ్రెస్, బిజెపి లు సైతం పుంజుకుని గతంలో ఎప్పుడూ సాధించని స్థానాలను కైవసం చేసుకున్నాయి. దీంతో పుర పోరులో సత్తా చాటిన వారి పార్టీకి రాజకీయ మనుగడ మరింత దీటుగా వెళ్లే అవకాశం ఉండటంతో అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా ఎన్నికల పోరుకు సిద్ధమవుతున్నాయి.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పారదర్శకంగా కొనసాగిన ప్రక్రియ

సంగారెడ్డి, జనవరి 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-

మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లాలోని అందోల్ బి జోగిపేట్, గడ్డపోతారం, గుమ్మడిదల, ఇంద్రేశం, ఇస్నాపూర్, జిన్నారం, కోహిర్, నారాయణఖేడ్, సదాశివపేట్, సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్లు ఖరారు చేయడం జరిగిందని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. కలెక్టరేట్ గ్రీవెన్స్ హాల్లో అదనపు కలెక్టర్లు మాధురి, ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ పాండు తో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. జిల్లాలోని సంగారెడ్డి మునిసిపాలిటీ పరిధిలోని 38 వార్డులకు, అందోల్ జోగిపేట్ మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులు, గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులు, గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 22 వార్డులకు, ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని 18 వార్డులకు, ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 26 వార్డులకు, జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని 20 వార్డులకు, కోహిర్ మున్సిపాలిటీ పరిధిలోని 16 వార్డులకు, నారాయణఖేడ్ మున్సిపల్ పరిధిలోని 15 వార్డులకు, సదాశివ పేట మున్సిపల్ పరిధిలోని 26 వార్డులకు, జహీరాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 37 వార్డు స్థానాల కోసం ఎస్.సి, ఎస్సీ(మహిళా), ఎస్.టి, ఎస్టీ(మహిళా), బి.సి, బీసీ(మహిళా), అన్ రిజర్వుడు, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీల రిజర్వేషన్లను నిబంధనలను అనుసరిస్తూ ఖరారు చేశారు.



# సత్తా చాటేదేవరు

మొదటి పేజీ తరువాయి

గతంలో అన్నీ స్థానాలు బీఆర్ ఎస్ ఖాతాలోనే

జిల్లాలోని మెదక్ తో సహా మిగిలిన రామాయంపేట, తుప్రాన్, నర్సాపూర్ మునిసిపాలిటీల్లో బీఆర్ ఎస్ సత్తా చాటింది. నాలుగుకు నాలుగు స్థానాల్లోనూ గులాబీ జెండా ఎరుగవేశాయి. అయితే రాబోయే ఎన్నికల్లో బీఆర్ ఎస్ ప్రభావం ఆశించిన స్థాయిలో ఉండకపోయినప్పటికి కాంగ్రెస్, బీజేపీల్లో ఉన్న కాసింత దూరాన్ని దొరక బుచ్చుకుని అనుకున్న ఫలితాలు సాదించటంలో బిఆర్ ఎస్ మాత్రం కృషి చేయడం ఖాయమని మాత్రం చెప్పవచ్చు. ఇదే సమయంలో కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఎలాగైనా సత్తా చాటేందుకు బీజేపీ, కాంగ్రెస్ లు సిద్దమవుతున్నాయి.ఇటీవల జరిగిన పంచాయితి ఎన్నికల్లో కాసిన్ని స్థానాలను గెలుచుకున్న కాంగ్రెస్, బిజెపి లు మునిసిపల్ ఎన్నికల్లో మాత్రం సత్తా చాటేందుకు సిద్దమవుతున్నారు. ఇటీవల జరిగిన పంచాయతి ఎన్నికల్లో మెదక్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ గొప్ప విజయం సాధించినప్పటి కి,నర్సాపూర్ లో అనుకున్న స్థాయిలో ఫలితాలు పొందలేకపో యారు. పంచాయతి ఎన్నికల్లో జరిగిన తప్పులను మళ్ళీ పునరావృతం కాకుండా సత్తా చాటడమే లక్ష్యంగా అన్ని పార్టీలు సిద్దమవుతునున్నాయి.

మున్సిపల్ రిజర్వేషన్లు ఖరారయ్యాయి

జిల్లాలోని మెదక్, రామాయంపేట, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపాల్టీల రిజర్వేషన్లు శనివారం జిల్లా కలెక్టరేట్ లో ఖరారు చేశారు. అన్ని రాజకీయ పార్టీల నేతల సమక్షంలో మహిళా వార్డు స్థానాలను డ్రా విధానంలో ఎంపిక చేశారు. మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ స్థానం బీసీ మహిళలు కేటాయించారు.

మెదక్ మున్సిపల్ 32 వార్డుల రిజర్వేషన్ వివరాలు.....

1. ఎస్సీ మహిళా, 2. ఎస్టీ జనరల్, 3. జనరల్ మహిళ, 4. జనరల్ మహిళ, 5. జనరల్, 6. జనరల్, 7. బీసీ మహిళ, 8. బీసీ మహిళ,9. జనరల్, 10. జనరల్ మహిళ, 11. బీసీ మహిళ,12. బీసీ మహిళ, 13. ఎస్సి మహిళా, 14. మహిళ జనరల్, 15. బీసీ జనరల్, 16. బీసీ జనరల్, 17. జనరల్ మహిళ, 18. ఎస్సీ జనరల్, 19. జనరల్, 20. బీసీ జనరల్, 21. బీసీ మహిళ, 22. జనరల్, 23.జనరల్ మహిళ, 24. బీసీ జనరల్, 25. బీసీ జనరల్, 26. ఎస్సీ జనరల్, 27. జనరల్ మహిళ, 28. జనరల్ మహిళ, 29. బీసీ జనరల్, 30. జనరల్, 31.జనరల్, 32.జనరల్ మహిళా ఇలా కేటాయిస్తూ ప్రకటన చేశారు.

## లోక కళ్యాణార్థం శ్రీ రాజశ్యామల ఉత్సవం

మొదటి పేజీ తరువాయి

లోక కళ్యాణార్థం మాఘమాస శ్రీ రాజశ్యామల ఉత్సవాలు ఈ నెల 19 నుండి ప్రారంభం కాన్నున్నాయని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠడిపతులు శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శనివారం సంగారెడ్డి లోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం శాఖ ఆశ్రమంలో అయన శ్రీ రాజశ్యామల ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భం గా శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహా రాజ్ మాట్లాడుతూ సంగారెడ్డిలో ఈనెల 19 నుండి 28 వరకు శ్రీ రాజ శ్యామల దేవి నవరాత్రుల మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిరోజు మరక తలింగ పూజ, రుద్ర హోమం, లలితా సహస్రనామ పారాయణం , కుంకుమార్చన , అన్న ప్రసాద వితరణతో పాటు రాత్రి సమయాల్లో భగవాన్ నామ సంకీర్తనలు భజనలు జరుగు తాయన్నారు. కావున ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయం వంతం చేయాలని సూచించారు.

# మున్సిపాలిటీల వార్డు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

మొదటి పేజీ తరువాయి

సంగారెడ్డి మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి 1వార్డు కేటాయించబడగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 3 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు ఖరారయ్యాయని అడిషనల్ కలెక్టర్ మాధురి తెలిపారు. అదేవిధంగా బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు జనరల్ కేటగిరీకి 8 , అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 11 వార్డులు రిజర్వ్ అయ్యాయని వివరించారు. జహీరాబాద్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగి రీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగి రీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి 2 వార్డు కేటాయించబడిందని ఆమె వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 7 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 9, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 10 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. సదా శివపేట మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించడం జరిగిందని వెల్లడించారు. బీ.సీ జనరల్ కు 5 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఆందోల్ జోగిపేట్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీలో




ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి 2 వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 6, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 7 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. జిన్నారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 3 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 4, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. కోహిర్ మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 5 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. గడ్డ పోతారం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి రెండు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 3 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 2 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్



రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. గుమ్మ డిదల మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి ఒకటి, ఎస్సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు కేటాయించబడిందని తెలిపారు. బీ.సీ జనరల్ కు 4 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి 4 వార్డులు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 5, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ఇంద్రేశం మున్సిపాలిటీలో ఎస్టీ జనరల్ కేటగిరీకి ఒక వార్డు ఖరారు కాగా, ఎస్సీ జనరల్ కేటగిరీకి మూడు వార్డులు, ఎస్సీ మహిళా కేటగిరీకి రెండు వార్డులు కేటాయించడం జరిగిందని తెలిపారు.బీ.సీ జనరల్ కు 2 వార్డులు, బీ.సీ మహిళా కేటగిరీకి ఒక వార్డు రిజర్వ్ అయ్యాయని, అన్ రిజర్వుడు కేటగిరీకి 3, అన్ రిజర్వుడు (మహిళా) కేటగిరీకి 6 వార్డులు రిజర్వ్ అయ్యాయని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలకు కేటాయించిన వార్డుల వివరాలను రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఖరారు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మహిళలకు రిజర్వ్ చేసిన వార్డులను డ్రా విధానంలో ఎంపిక చేసి ప్రకటించినట్లు తెలిపారు. రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియలో జెడ్పి సీఈవో జానకి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు ,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్2026కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**– విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్**

**– సైన్స్ ఫెయిర్ ఏర్పాట్లను పరిశీలించిన విద్యాశాఖ డైరెక్టర్**

**సంగారెడ్డి, జనవరి 17 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-**

రాష్ట్రం, జిల్లా ప్రతిష్టను ఇనుమడింపజేసేలా సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026 నిర్వహణకు అన్ని విధాల పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ డైరెక్టర్ నికోలస్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈనెల 19 నుంచి రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్‌లో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్2026 ఏర్పాట్లను శనివారం ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా గాడియం స్కూల్ ప్రాంగణమంతా కలియతిరిగి సైన్స్ ఫెయిర్‌కు సంబంధించి చేపట్టిన ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు.ప్రధానంగా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలు, సూచిక బోర్డుల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్లు, భద్రతా చర్యలు, వసతి సౌకర్యాలు, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు తదితర అంశాలను పరిశీలించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు, అతిథులకు అవసరమైన వసతి, భోజనం, రవాణా ఏర్పాట్లపై



సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సౌత్ ఇండియా నలుమూలల నుంచి విద్యార్థులు, ఉపాధ్యాయులు, శాస్త్రవేత్తలు, అతిథులు హాజరుకానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు ప్రణాళికతో అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా చేయాలన్నారు. ఎగ్జిబిట్లను ప్రదర్శించేందుకు వచ్చే విద్యార్థులు, ఉపాధ్యాయులు, సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదని స్పష్టం చేశారు. సైన్స్ ఫెయిర్‌ను తిలకించేందుకు వచ్చే సందర్శకులకు కూడా సులభంగా చేరుకునేలా, స్పష్టమైన సూచికలు, భద్రతా చర్యలు, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించి ఏర్పాటు చేసిన అన్ని కమిటీల సభ్యులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని



ఆదేశించారు. సైన్స్ ఫెయిర్ నిర్వహణలో భాగంగా ఏర్పాటు చేసిన వసతి, భోజనం, రవాణా, భద్రత, పారిశుధ్యం, వైద్య సేవలు, విద్యుత్, తాగునీరు తదితర విభాగాల కమిటీలు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఉన్నతాధికారుల సూచనల మేరకు చర్యలు చేపట్టాలన్నారు. ఆరు రాష్ట్రాల నుంచి పాల్గొననున్న విద్యార్థులు ఆనందంగా, ఉల్లాసంగా సైన్స్ ఫెయిర్‌లో పాల్గొనేలా ఏర్పాట్లు ఉండాలని పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి సిద్ధారెడ్డి, నోడల్ అధికారి లింబాజీ, Print & మీడియా కమిటీ కన్వీనర్ జాకీర్ హుస్సేన్ మండల విద్యాశాఖ అధికారులు, నాగేశ్వర్ నాయక్, రాములు, విద్యాసాగర్, విజయకుమార్, వెంకట్ నర్సిములు, అనురాధ వివిధ కమిటీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో గెలుపు ఓటములు సహజం : తలరి సబితా స్వరాజ్

**– తలరి స్వరాజ్ మెమోరియల్ వాలీబాల్.1 విజేతగా ఇస్మాయిల్ టీం చెన్నై రైల్వేస్**

**జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )**




వాలీబాల్ అంటేనే ఏనాలేని అభిమానం ప్రదర్శిస్తూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో ఏక్కడ వాలీబాల్ టౌర్నీలు జరిగిన టక్కున హాజరయ్యే జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు ఆనతికాలంలోనే తమ మధ్యలో నుంచి వెళ్లిపోవడం బాధాకరం అని తలరి సబితా అన్నారు. సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిది కోహిర్ మండలంలోని రాజినెల్లి గ్రామంలో స్వర్గీయ తలరి స్వరాజ్ మెమోరియల్ అంతరాష్ట్ర వాలీబాల్.1 సీజన్ లో భాగంగా జరిగిన పోటీలను వారి కుటుంబ సభ్యులు రిబ్బన్ కత్తారించి ప్రారంభించారు. టౌర్నీలో మొత్తం 8 జట్లు పాల్గొన్నాయి. వారిని రెండు గ్రూపులుగా వర్గీకరించి పోటీలు నిర్వహించారు. సౌత్ సెంట్రల్ రైల్వేస్, పూణే ఇన్కమ్ టాక్స్, చెన్నై ఇన్కమ్ టాక్స్, నాసిక్ ఆర్మీ, పాండ్య బెంగళూరు, అమాన్ క్లబ్ బిడ్, లతూర్ గోండ్వాన, మైసూర్ ఆర్మీలు రసవత్తరంగా పోటీపడ్డాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారు లకు సరైన సౌకర్యాలు, వసతులు కల్పిస్తే దేశం పేరును ప్రపంచ వ్యాప్తం చేస్తారని, దివంగత స్వరాజ్ ఆశయం మేరకు వారి జ్ఞపకార్థం ఈ యొక్క టౌర్నీని నిర్వ హించడం జరిగిందని, దీనిని ప్రతి ఏడాది ఇంతకంటే రెట్టింపు స్థాయిలో నిర్వహిస్తామని అన్నారు. టౌర్నీలో విజేతగా నిలిచిన రాజినెల్లి ఇస్మాయిల్ టీం (చెన్నై రైల్వేస్) కు 50 వెయ్యిలు, టౌర్ని రన్నరప్ ట్రిపుల్ ఎన్ లడ్డు (పూణే ఇన్కమ్ టాక్స్) కు 30 వెయ్యిల పురస్కారంతో పాటు ట్రాఫి, మూడవ స్థానంలో అమాన్ క్లబ్ బిడ్ నాగ్ పూర్ కు 15 వెయ్యిలు, నాలగవ స్థానంలో నిలిచిన కుమార్ బెంగళూరు జట్టుకు 5 వెయ్యిల నగదు బహుమానం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సినీయర్ నాయకులు మ్యాతరి ఆనంద్, మోషే అభినవ్ డేనియల్, మోషే అభిషేక్, నిర్వాహక సభ్యులు ధనరాజ్, మధు, సుకుమార్, మధుకర్, నవీన్, తలారి ప్రియాంక, సర్పంచ్ అమృత పటేల్, ఉప సర్పంచ్ మహిపాల్ భాగ్యమ్మ, చిటకరి భాస్కర్, డప్పు దేవయ్య, ఈశ్వరప్ప పటేల్, విష్ణువర్ధన్ రెడ్డి, రాజు వర్ధన్ రెడ్డి, ప్రకాష్ పాస్టర్, మధు పాస్టర్, రాజనెల్లి సంఘు కాపరి సామెల్ పాస్టర్, డప్పు విద్యా సాగర్, ఎండి ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హమాలీ కాలనీలో పాలింకర్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )**



నియోజకవర్గ పట్టణ పరిధిలోని సంక్రాంతి పండుగ సందర్భంగా హమాలి కాలని మహిళలకు పెద్దమ్మ తల్లి దేవాలయంలో శు క్రవారం నాడు యువ నాయకులు పాలెంకర్ సంతోష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు భాగంగా కాలనీ మహిళలు పాల్గొని పోటాపోటీ గా చుక్కల ముగ్గులు వేసి మహిళలు సత్తా చాటుకున్నారు. కాలోనికి అవసరమయ్యే విధానంగా కాలనీ ప్రజలతో మమేకమై ఉంటానని పాలెం కార్ సంతోష్ అన్నారు. సంక్రాంతి సందర్భం గా ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు అందించారు. మన సాంప్రదాయాలను గౌరవిస్తూ మహిళలు అత్యంత ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులు వేశారు, ఈ కార్యక్రమంలో కాలనీ నాయకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# కౌడిపల్లిలో సీఎం కప్ టార్చ్ ర్యాలీ

**– హాజరైన మండల సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**




**కౌడిపల్లి ప్రజా జ్యోతి జనవరి 17**

కౌడిపల్లి మండల కేంద్రంలో శనివారం ఎంపీడీవో శ్రీనివాస్ ఆధ్వర్యంలో సీఎంకప్ టార్చ్ ర్యాలీ నిర్వహించారు. సర్పంచులు, పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడు తూ సీఎం కప్ ముఖ్య ఉద్దేశం గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడల్లో నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చున్నారు . అన్ని గ్రామాల నుండి యువకులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకుని సీఎం కప్ లో పాల్గొనాలని సూచించారు. ఈ అవకాశాన్ని యువత గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు. ఆయా గ్రామాల వారీగా ఉన్నటువంటి పీడీలు, పీఈటీ లు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. అనంతరం కౌడిపల్లి సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ క్రీడా నైపుణ్యం ఉన్న యువకులు సీఎం కప్ ద్వారా తమ లక్ష్యాన్ని నెరవేర్చు కోవచ్చున్నారు. గ్రామ స్థాయి నుండి భారీగా క్రీడాకారులు యువత సీఎం కప్ లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కృష్ణ, ఎంఈఓ బాలరాజ్ ,ఎంపీఓ రామారావు, ఆయా గ్రామాల పీడీలు విజయ్ కుమార్, శేఖర్, పూర్ణచందర్ , పీఈటీలు కృష్ణ గౌడ్ , అజీమ్, ,పునీల్ , ఆయా గ్రామాల సర్పంచులు , రాజు నాయక్ ,ధన్ సింగ్, కుర్మా శేకులు, పరం లాల్ , ఉపసర్పంచులు, విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయలలో ప్రత్యేక పూజలు అన్నదానం

– దేశాయిపేట మెట్టు రాములు శర్మ



కొడిపల్లి ప్రజా జ్యోతి జనవరి17

మండల పరిధిలోని వెల్మకన్న గ్రామంలోని బాలవిర హనుమాన్ ఆలయం వద్ద శనివారం పురస్కరించుకుని ఆలయ పూజారి మెట్టు రాములు శర్మ ఉదయం పంచామృత అభిషేకం, చందన లంకరణ, అలంకరణ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాలను అందించారు. ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కుటుంబ సభ్యులు ఎన్నార్ై లండన్ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే మండల పరిధి కంచనపల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మాధవి, పట్లోరి మాధవి శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కొట్టాల గ్రామ వీర హనుమాన్ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామానికి చెందిన చాకలి సాయిబాబా కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు రాములు శర్మ మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, దాతలకు ఆశీర్వచనాలు అందజేసి భగవత్ కార్యక్రమాల్లో అందరు భాగస్వాములు కావాలన్నారు. భగవంతుని ఆశీస్సులు అందరి పై ఉండి ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు, భక్తులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ: ఎస్ఐ-2 నారాయణ



సిర్గాపూర్ జనవరి 17(ప్రజాజ్యోతి):

సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ ఎస్ఐ–2 నారాయణ జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ ఆదేశాల మేరకు పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు దగ్గరలో ఉన్నందున విద్యార్థులకు శనివారం రోజు కడ్పల్ జిల్లా పరిష్యత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ–2 నారాయణ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులంతా రాబోయే బోర్డు పరీక్షల్లో మంచి గ్రేడింగ్ సాధించాలని, యోగ, ధ్యానం ప్రతిరోజు చేయాలని,మంచిగా చదువుకొని తల్లిదండ్రుల కు ఉపాధ్యాయులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని కోరారు. అలాగే సైబర్ నేరాల పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మరీ కొంత మంది విద్యార్థులకు వాలీబాల్ పంపిణి చేశారు. ఆయనతో పాటు పోలీస్ స్టేషన్ రైటర్ గణపతి, సిబ్బంది ఫర్హన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల జోలికొస్తే గద్దె దింపుతాం నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలి

– రాంజీ చట్టం జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులు రద్దు చేయాలని

సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం

నారాయణఖేడ్ జనవరి 17 (ప్రజా జ్యోతి )

కార్మికుల జోలికొస్తే గద్దె దింపుతాం అని నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని రాంజీ చట్టం జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులు రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం తెలిపారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల ఆధ్వర్యంలో జీపుజాత నిర్వహిస్తూ సంగారెడ్డి నారాయణఖేడ్, జహీరాబాద్ ఏరియా మండలాలన్నీ తిరుగుతూ ప్రచార జాత నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం మాట్లాడుతూ, కేంద్ర



ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ నాలుగు లేబర్ కార్డులు రైతు వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను తీసుకోరావడం సరైంది కాదని వాటిని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రైతులను మోసం చేసే విధంగా జాతీయ విపత్తు విద్యుత్ సవరణ బిల్లులు తీసుకొచ్చి రైతులను ప్రజలను ఇబ్బంది పెట్టె కార్యక్రమం చేస్తుందని, ఇప్పుడు గనుక ఈ బిల్లులు ప్రజలు రైతులు వ్యతిరేకించకపోతే రానున్న రోజుల్లో ప్రజల కు ఉచిత కరెంటు ఉండదని రైతులకు విత్తన సబ్సిడీలు ఉండవని అన్నారు. వీటి మీద ఫిబ్రవరి 12 నాడు జరిగే సర్వత్రిక సమ్మెను జయప్రదం కోసం మున్సిపల్ గ్రామ పంచాయతీ కార్మికులు రైతులు కూలీలు ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం స్కావెంజర్స్ అందరూ పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి సాయిలు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నర్సింలు, సిఐటియు జిల్లా నాయకులు యాదగిరి, డివిజన్ కార్యదర్శి రమేష్, ప్రజా సంఘాల నాయకులు మైపాల్, అరుణ్, మున్సిపల్ కార్మికులు చంద్రకళ, సాయమ్మ, సిద్దమ్మ, బేబీ,బాలప్ప,ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలతోనే రిజర్వేషన్ల ఖరారు

– లాటరీ పద్ధతితో కేటాయింపు

–జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి ( ప్రజాజ్యోతి) జనవరి17:

రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ మున్సిపాలిటీ వార్డుల మహిళా రిజర్వేషన్ ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మహిళ రిజర్వేషన్ ఖరారు ప్రక్రియ ని పారదర్శకంగా కలెక్టర్ నిర్వహించారు.జిల్లాలోని మెదక్ మున్సిపాలిటీలోని 32 వార్డులు, నర్సాపూర్ మున్సిపాలిటీ లోని 15 వార్డుల తూప్రాన్ మున్సిపాలిటీలో 16 వార్డులకు రామాయంపేట మున్సిపాలిటీలో 12 వార్డులకు మహిళ రిజర్వేషన్ ఖరారులో భాగంగా. మున్సిపాలిటీ లకు సంబంధించి ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వార్డుల రిజర్వేషన్ ప్రక్రియ బీసీ ల డెడికేషన్ కమిషన్ ప్రకారం, ఎస్సీ, ఎస్టీ లది 2011 జనాభ లెక్కల ప్రకారం, మహిళ రిజర్వేషన్ను...జీవో 9 ప్రకారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో లాటరీ



ద్వారా కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ సూచనలకు అనుగుణంగా రిజర్వేషన్ కేటాయింపులు చేశామని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ నగేష్, ప్రత్యేక అధికారి సంధ్య, ఆర్డీవోలు , మున్సిపల్ కమిషనర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కల్హేర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ ఉమా హారతి

కల్హే ర్. 17. జనవరి ప్రజా జ్యోతి..

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్లోని. వివిధ ప్రభుత్వ కార్యాల యాలను ఆకస్మిక తనిఖీ చేశారు. కల్హే ర్ తహసిల్దార్ శివ శ్రీనివాస్. స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ ఉన్నారు. స్థానిక బి ఎల్ ఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సర్. ఓటర్ల అనుసంధాన ప్రక్రియ జాప్యం పై వారితో చర్చించారు ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక తహసిల్దారు ద్వారా తగిన సూచనలు సలహాలు తీసుకోగలరని తెలపడం జరిగింది. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి శనివారం కల్హేర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను, డ్యూటీ చార్ట్ను క్షుణ్ణంగా పరిశీలించారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జేబా ద్వారా అడిగి ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల



గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వస్తున్న రోగులకు అవసర నిమిత్తమైనా అన్ని రకముల రక్త నమూనా పరీక్షలను నిర్వహించాలని. ఫార్మసిస్ట్ బృందం రోగులకు సరియైన మందులను అందించాలని.డాక్టర్ ఆధ్వర్యంలో ఇచ్చే మందుల చీటీ ద్వారా వారికి మందులు సరఫరా చేయాలని తెలిపారు. పారిశుద్ధ్య పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. మెరుగైన వైద్యం అందించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందిని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు బాలింతలకు ప్రసూతి సాధారణంగా



జరిగేటట్టు చూడాలని ఇబ్బందులు ఉండే ఉన్నత ఆసుపత్రులకు పంపించాలని తల్లి బిడ్డలను సురక్షితంగా పుట్టిన బిడ్డకు ముర్రు పాలు పై అవగాహన కలిగించాలని ఆమె తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు గైని దేవదాస్.ఏం. వీర్ శెట్టి తడూరి రవి లో ప్రజలు. ఉన్నారు.

## అర్హులైన రిపోర్టర్లకు సంక్షేమ పథకాలు, ఇండ్ల బిల్లుల కోసం ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రిపోర్టర్ రాములు

**– పరామర్శించిన మాజీ సర్పంచ్ తనయుడు బీరాదర్ నగేష్**

**నారాయణఖేడ్ జనవరి 17 (ప్రజా జ్యోతి)**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ రిపోర్టర్ రాములుకు మయి కోడ్ గ్రామ మాజీ సర్పంచ్ రేవప్ప తనయుడు నారాయణఖేడ్ లోని రాములు గృహానికి వెళ్లి పరామర్శించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థంగా సమాజానికి సేవ చేస్తున్న రిపోర్టర్ల కుటుంబాలు ఇంటి బిల్లులు చెల్లించలేక అద్దె భవనాల్లో ఉంటున్నారని వారి స్థితిగతులను చూసి చెలించి పోయాన



ని తెలిపారు. అర్హులైన రిపోర్టర్లకు సంక్షేమ పథకాలు, ఇండ్ల బిల్లుల ఇప్పించడానికి ఎంపీ ఎమ్మెల్యే దృష్టికి తీసుక వెళ్లి బిల్లు ఇప్పించడానికి తన వంతు కృషి చేస్తానని, అర్హులైన జర్నలిస్టులకు సంక్షేమ పథకాలు ఇప్పియ్యడానికి తన వంతు ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఖేడ్ ప్రాంతం అభివృద్ధి ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ లకే సాధ్యమని, ప్రతి సమస్య పరిస్కారం చేసు కుశీదాం అన్నారు. రోడ్డు ప్రమాదంలో, కష్ట సమయాల్లో రిపోర్టర్లకు కాంగ్రెస్ పార్టీ అండ గా ఉంటదని ఎవరు అధైర్పడవద్దని భరో సానిచ్చారు. కాంగ్రెస్‌పార్టీ సంక్షేమ పథకాలు ప్రజలకు విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్లి అర్హులైన పేదలందరికీ అందే విధంగా చూసే బాధ్యత రిపోర్టర్ల పై ఉంటుందని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రవీణ్ కుమర్, నాగయ్యస్వామి, నాగరాజ్ శేరి శంకర్ పద్మశాలి తదితరులు పాల్గొన్నారు.

## వేగం కాదు జీవితం ముఖ్యం. గమ్యస్థానం. నా కుటుంబ బలగం ఇల్లు చేరడమే ముఖ్మం

**– ఎస్. ఐ. రవి గౌడ్ కల్హేర్**

**కల్హే ర్. 17 జనవరి ప్రజా జ్యోతి**

సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన జాతీయ ప్రధాన రహదారిపై పాఠశాల విద్యార్థులతో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణ అనే అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించారు కల్హేర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రవి గౌడ్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు “అరైవ్ అలైవ్ – 2026” పేరిట ప్రత్యేక కార్యక్రమం. పది రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమాలు. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షిత ప్రయాణం చేయండి. రోడ్డు ప్రమాదాలను తగ్గించి, ప్రజల ప్రాణ రక్షణే లక్ష్యంగా పోలీస్, రవాణా,ఆరోగ్య శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్న ప్రత్యేక ఉద్యమమే “అరైవ్ అలైవ్ – 2026” అని, జిల్లా వ్యాప్తంగా 10 రోజుల పాటు రోడ్డు భద్రత పై వివిధ రకాల అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ విదిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి, హెల్మెట్ సీట్ బెల్ట్ ధరించాలని, తమతో పాటు ఇతరుల



ప్రాణరక్షణకు సహకరించి, క్షేమంగా వాహనాలు నడపుతూ సురక్షిత ప్రయాణం చేయాలని అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు శనివారం నాడు బాచేపల్లి లోని హైస్కూలులో ట్రాఫిక్ నియమాల గురించి వ్యాస రచన ఫోటీలు నిర్వహించటం జరిగింది .పిల్లలకు వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించవల సిందిగా పాఠశాల విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించారు.

# రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన






**– ఎస్ఐ రాజు, గ్రామ సర్పంచ్ రంగారెడ్డి**

**వెల్దుర్తి ప్రజాజ్యోతి జనవరి 17**

వెల్దుర్తి మండలం మేల్లూరు గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ రంగారెడ్డి ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా పోటీపడ్డారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళల కు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను వెల్దుర్తి ఎస్ఐ రాజు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ రంగారెడ్డి మాట్లాడుతూ, గ్రామంలో బెల్ట్ షాపుల ద్వారా అక్రమంగా మద్యం విక్రయాలు జరుగుతున్నాయని, వాటిని గ్రామ ప్రజలతో చర్చించి పూర్తిగా నిషేధించామని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ఇలాంటి సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తానని, గ్రామాభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుం దని ఆయన స్పష్టం చేశారు.అనంతరం మాట్లాడిన ఎస్ఐ రాజు, రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రయాణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈనెల 19న ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి, జనవరి 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:**

ఈ నెల 19వ తేదీ (సోమవారం) నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక పనుల్లో జిల్లా అధికారులు నిమగ్నమై ఉన్న నేపథ్యంలో, ఈ నెల 19న నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించి సహకరించాలని కలెక్టర్ కోరారు.

## ఆదర్శ కమ్యూనిస్టు నేత జ్యోతి బసు

**– జ్యోతి బసు స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు**




**జహీరాబాద్, జనవరి 17( ప్రజా జ్యోతి న్యూస్ )**

సిపిఎం పార్టీ ఏర్పాటులో ఒకరైన పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి జ్యోతిబసు ఆశయ సాధనకు, ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఎం నిరంతరం కృషి చేస్తుందని జ్యోతి బస్సు గొప్ప ఆదర్శ నేత అని, ఆదర్శ కమ్యూనిస్టుగా ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జయరాజు అన్నారు. ఈరోజు జ్యోతి బసు వర్ధంతి సందర్భంగా శ్రామిక్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన సందర్భం గా జయరాజు మాట్లాడుతూ బెంగాల్‌లో సిపిఎం ప్రభుత్వాన్ని ఆదర్శంగా నడిపారని, ఆయన జీవితం కూడా నేటికి ఆదర్శ ప్రాయం అన్నారు. ఆయన ఆశయ సాధనకు సిపిఎం ఉద్యమాల ను, పోరాటాలను మరింత ముందుకు తీసుకెళుతుందని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం జహీరాబాద్ ఏరియా కార్యదర్శి రాంచందర్, నాయకులు మహిపాల్, అశోక్, ప్రభు, శివ, సలీం, ముత్తబీర్, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపుదాం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 17 (ప్రజా జ్యోతి)**

వికలాంగుల జీవితాల్లో వెలుగు నింపుదాం అని ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి తెలిపారు. నారాయణఖేడ్ మండల పరిధిలోని హనుమంత్ రావు పేట్ గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల 8వ తరగతి చెందిన కుమ్మరి భవాని విద్యార్థినికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ట్రై సైకిల్‌ను లయన్స్ క్లబ్ చర్టేడ్ ప్రెసిడెంట్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సాయి సంగమేశ్వర్, లయన్స్ క్లబ్ జిల్లా ఛైర్మెన్ చంద్ర శేఖర్,వెంకట్ రావు,రవి కుమార్, అబ్బర్ అహ్మద్ అమిద్, జైపాల్ రెడ్డి, పరమేశ్వర్, సామెల్, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి భీమన్న కాండ్రే భౌతిక దేహానికి నివాళులు అర్పించిన ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ సోదరుడు నాగేష్ శెట్కా



**నారాయణఖేడ్ జనవరి 17 (ప్రజా జ్యోతి)**

కర్ణాటక ఫారెస్ట్ మంత్రి ఈశ్వర్ కాండ్రే తండ్రి,బీదర్ పార్లమెంట్ సభ్యులు సాగర్ ఈశ్వర్ కాండ్రే తాత, మాజీ కర్ణాటక రవాణా శాఖ మంత్రి భీమన్న కాండ్రే అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం తుదిశ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న కర్ణాటక రాష్ట్రం బాల్కి పట్టణంలోని స్వగృహంలో భీమన్న కాండ్రే భౌతిక దేహానికి జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ , ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కార్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు కాండ్రే కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## లోక కళ్యాణార్థం శ్రీ రాజశ్యామల ఉత్సవం

- ఈనెల 19 నుండి శ్రీ రాజశామల నవరాత్రి ఉత్సవాలు
- శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్



**సంగారెడ్డి , జనవరి 17, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :**

లోక కళ్యాణార్థం మాఘమాస శ్రీ రాజశ్యామల ఉత్సవాలు ఈనెల 19 నుండి ప్రారంభం కాన్నున్నాయని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం పీఠడిపతులు శ్రీశ్రీ 1008 మహామండ లేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ అన్నారు. శనివారం సంగారెడ్డిలోని శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమం శాఖ ఆశ్రమంలో అయన శ్రీ రాజశ్యామల ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీశ్రీ 1008 మహామండలేశ్వర్ డాక్టర్ సిద్దేశ్వరానందగిరి మహారాజ్ మాట్లాడుతూ సంగారెడ్డిలో ఈనెల 19 నుండి 28 వరకు శ్రీ రాజ శ్యామల దేవి నవరాత్రుల మహోత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి రోజు మరకతలింగ పూజ, రుద్ర హోమం, లలితా సహస్రనామ పారాయణం , కుంకుమార్చన , అన్న ప్రసాద వితరణ తో పాటు రాత్రి సమయాల్లో భగవాన్ నామ సంకీర్తనలు భజనలు జరుగుతాయన్నారు. కావున ఇట్టి కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని విజయం వంతం చేయాలని సూచించారు.

# అందోలు మున్సిపాలిటీలో మాజీల ఆశలు గల్లంతు

- హేమాహేమీలకు కలిసిరాని రిజర్వేషన్ల మార్పు
- వార్డుల్లో తప్పని తీవ్ర పోటీ
- అధికార పార్టీ నేతల మధ్య విబేధాలు తలెత్తే అవకాశం
- ప్రతిపక్ష పార్టీలకే అనుకూలం కానున్న రిజర్వేషన్ల మార్పు

**అందోలు, జనవరి17, (ప్రజాజ్యోతి):**

ఇటీవల అందోల్-జోగిపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవ్వగా శనివారం వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కావడంతో మాజీ కౌన్సిలర్ల ఆశలు గల్లంతయ్యాయి. ఈ సారి మున్సిపాలిటీ పరిధిలోని హేమా హేమీలంతా మున్సిపల్ చైర్మన్ పదవిపై కన్నేసి తమ తమ వార్డుల్లో అధికారంలో లేకపోయినా సొంత ఖర్చులతో పనులు చేయించారు. శనివారం వార్డుల వారీగా రిజర్వేషన్లు ఖరారు కాగా రిజర్వేషన్ల మార్పుపై నాయకులనుంచి తీవ్ర విముఖత వ్యక్తం అవుతుంది. ఏళ్ల తరబడి పార్టీకి కట్టుబడి ఉంటూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే తమకు ఈ రిజర్వేషన్ల కేటాయింపుతో తీరని అన్యాయం జరిగిందని సన్నిహితుల వద్ద వాపోతున్నారు. పార్టీకి సేవ చేసుకుంటూ ప్రజల కష్టసుఖాలు పంచుకునే తమను పోటీకి దూరం చేసే కుట్ర జరిగిందంటూ విచారం వ్యక్తం చేస్తున్నారు.

**అధికార పార్టీ నాయకులకు కలిసి రాని రిజర్వేషన్ల మార్పు**

అధికార కాంగ్రెస్ పార్టీ బడా నాయకులకు, హేమాహేమీలకు రిజర్వేషన్ల మార్పు అంశం ఎంత మాత్రం కలిసి రాలేదు. తమ తమ వార్డుల్లో గత కొన్ని ఏళ్లుగా ప్రజలతో విడదీయరాన్ని అనుబంధం ఏర్పడిందని ఇప్పుడు తమతమ వార్డుల్లో కాకుండా మరో వార్డుల్లో కౌన్సిలర్ గా పోటీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఆ ప్రయత్నంలో పార్టీ నేతల మధ్య విభేదాలు తలెత్తే అవకాశం ఉందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చర్చించుకుంటున్నారు. కొంతమంది సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్లు ఎలాగైనా ఈసారి కౌన్సిలర్ గా గెలిచి చైర్మన్ పదవి దక్కించుకోవాలనే ఆశతో ఉంటే అసలుకే మోసం వచ్చేలా కౌన్సిలర్ గా నిలబడే అవకాశం లేకుండా రిజర్వేషన్ల మార్పు అంశం గొడ్డలి పెట్టులా మారింది.

**రిజర్వేషన్ల మార్పు ప్రతిపక్ష పార్టీలకే అనుకూలం**

రిజర్వేషన్ల మార్పు అంశం ప్రతిపక్ష పార్టీ నాయకులకు కలిసి వచ్చే అవకాశం ఉంది. అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని అధికార కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రిజర్వేషన్ల మార్పు కారణంగా వారి వార్డుల్లో పోటీ చేయని పరిస్థితి ఏర్పడింది. కచ్చితంగా పోటీలో ఉండాలంటే



మున్సిపాలిటీ పరిధిలోని మరో వార్డు ప్రజలతో మమేకం అవ్వాల్సిందే. కానీ ఇప్పటికే ఆ వార్డుల్లో ఉన్న సొంత పార్టీ నాయకులు టికెట్ ఆశిస్తూ వివిధ అభివృద్ధి పనులు వారి ఆధ్వర్యంలో సొంత నిధులతో నిర్వర్తించారు. వారి నుండి ఈ విషయంలో తీవ్ర పోటీ ఏర్పడనుంది. స్థానికంగా అయా వార్డుల్లో ఉన్న నాయకులకు కౌన్సిలర్ గా పోటీ చేసేందుకు తమ వార్డులకు వలస వచ్చే నాయకులకు మధ్య విభేదాలు ఏర్పడి ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులకు లాభం చేకూరే అవకాశం లేకపోలేదు. ఏది ఏమైనా పార్టీ అధినాయకత్వం టికెట్ల కేటాయింపు లో నాయకులను ఏ విధంగా బుజ్జగిస్తుందో వేచి చూడాలి. ఆయా పార్టీల్లో అసంతృప్తులు వేసే అడుగులు ఎటువైపు ఉంటాయో? ఓటరు నాడి ఏం కోరుకుంటుందో? అందోల్-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఓటరు దేవుళ్లు అందోల్- జోగిపేట కౌన్సిలర్లుగా ఎవరిని కోరుకుంటున్నారో? ఎన్నికల వరకు వేసి చూడాల్సిందే.

# పర్యావరణ పరిరక్షణే లక్ష్యం డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు






**మెదక్( ప్రజాజ్యోతి) జనవరి 17:**

స్వచ్ఛభారత్ యాత్ర కార్యక్రమంలో భాగంగా క్లీనప్ డ్రైవ్ పై కలెక్టరేట్ లోని అధికారులకు, పంచాయతీ సెక్రటరీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనైనదని డిఆర్డిఓ శ్రీనివాస రావు అన్నారు.శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో విజయవంతంగా నడుస్తున్న స్వచ్ఛ్ భారత్ యాత్ర వాహనం 07 రోజులో భాగంగా మెదక్ కలెక్టరేట్ కు చేరుకోవడం జరిగింది, ప్లాస్టిక్ ను సేకరించి వాటిని మిషనరీ లో వేయడం , తడి చెత్త పొడి చెత్త సేకరణ వాడిని డిస్పోస్ చేయడం వల్ల వచ్చే వేస్ట్ తోటి వస్తువుల తయారీ.జిల్లా అధికారుల తో పాటు, గ్రామపంచాయతీ సెక్రటరీలకు క్లీనప్ డ్రైవ్ పై అవగాహన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు పాల్గొని ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం తో విజయవం తంగా నడుస్తున్న స్వచ్ భారత్ యాత్ర ప్లాస్ట్ ఇండియా, ప్రపంచంలోకెల్లా ప్లాస్టిక్ ఎగ్జిబిషన్ కు సంబంధించి వాహనం ద్వారా ప్రతి జిల్లాకు స్వచ్ఛభారత్ సిబ్బంది 41 కిలోమీటర్ల ప్రతిరోజు కాలినడకన వెళ్తూ ప్లాస్టిక్ కలెక్ట్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం ఏడవ రోజులో భాగంగా మెదక్ జిల్లా కలెక్టరేట్ కు చేరుకోవడం జరిగిందన్నారు. క్లీనప్ డ్రైవ్ పై అవగాహన కల్పించారన్నారు. క్లీనప్ డ్రైవ్ అంటే సమాజంలోని ప్రజలు, స్వచ్ఛంద సేవకులు కలిసికట్టుగా తమ పరిసరాలను, బహిరంగ ప్రదేశాలను శుభ్రం చేసే కార్యక్రమం; ఇది చెత్తను తొలగించి పర్యావరణాన్ని కాపాడటమే కాకుండా, పారిశుధ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేసి, స్థానిక ప్రజలలో పర్యావరణ స్పృహను పెంచుతుందని ఈ డ్రైవ్‌లు సాధారణంగా చెత్త ఏరివేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం, మొక్కలు నాటడం వంటి కార్యకలాపాలను కలిగి ఉంటాయి, దీనివల్ల సమాజంలో పరిశుభ్రత పెరుగుతుందన్నారు. క్లీనప్ డ్రైవ్ యొక్క ముఖ్య ఉద్దేశం చెత్తను తొలగించి, పర్యావరణాన్ని ఆరోగ్యక రంగా ఉంచడమే అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, పంచాయతీ సెక్రెటరీలు పాల్గొన్నారు.

# కేపీఎల్ సీజన్-3 గ్రాండ్ సక్సెస్ చివరి రోజు ఆకట్టుకున్న వాలీబాల్

- ఘనంగా జరిగిన బహుమతుల ప్రధానోత్సవ వేడుక

**అందోలు, జనవరి17, (ప్రజాజ్యోతి):**

కేపీఎల్‌లో భాగంగా జరిగిన క్రీడలకు క్రీడాకారుల నుండి మంచి స్పందన రావడంతో సీజన్-3 గ్రాండ్ సక్సెస్ అయ్యింది. అందోలు మండలం కన్సాన్ పల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగిన క్రీడా సంబురాలు గురువారం విజేతలకు బహుమతుల ప్రదానోత్సవ వేడుకతో ఘనంగా ముగిశాయి. కెపిఎల్ సీజన్-3 లో భాగంగా చివరి రోజు జరిగిన వాలీబాల్ ఆటలో 10 జట్లు పాల్గొనగా బ్లాకర్స్ శివకుమార్ అండ్ టీం, స్ట్రైకర్స్ దత్తు అండ్ టీం లు ఫైనల్ కు చేరుకున్నాయి. నువ్వా నేనా అన్నట్టు సాగిన ఫైనల్ మ్యాచ్ లో స్ట్రైకర్స్ దత్తు అండ్ టీం అద్భుతమైన షాట్లతో శివకుమార్ జట్టు పై విజయం సాధించింది. బ్లాకర్స్ శివకుమార్ అండ్ టీం టీం స్పిరిట్ ప్రదర్శనతో రన్నరర్ గా నిలిచి ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. ఫైనల్ మ్యాచ్ ముగిసిన తర్వాత సాయంత్రం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవ వేడుకకు సర్పంచ్ సునిత మైపాల్ లు ముఖ్య అతిధులుగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వక్త సురేష్ రావు మాట్లాడుతూ.. యువకులు ఆటల పట్ల చూపిస్తున్న ఆసక్తి మమ్ములను ఎంతగానో ఆకట్టుకున్నదని, ఇంత పెద్ద మొత్తంలో




యువత ఆటల పోటీల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. యువత ఆటల్లో చురుకుగా పాల్గొంటే ఆరోగ్యంతో పాటు, మంచి నడవడిక అలవడుతుంది అన్నారు. విద్యార్థులు ఆటలతో పాటు చదువు పట్ల మమకారం పెంచుకోవాలని సూచించారు. ఇందుకోసం గ్రామంలో లైబ్రెరీ ఏర్పాటు చేస్తే యువకుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తి పెరుగుతుందన్నారు.

**మాటకు కట్టుబడి పనిచేస్తాం: ప్రవీణ్ ముదిరాజ్**

ఇచ్చిన మాటకు కట్టుబడి అందుకు అనుగుణంగా పనిచేస్తామని సర్పంచ్ సునిత మైపాల్ కుమారుడు, అందోల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ ముదిరాజ్ అన్నారు. గత సంవత్సరం జరిగిన కెపిఎల్ సీజన్-2 బహుమతుల ప్రధానోత్సవం లో సీజన్-3 ఘనంగా నిర్వహిస్తామని మాట ఇచ్చాం. ఆర్గనైజర్లకు, క్రీడాకారులకు ఇచ్చిన హామీ మేరకు కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ క్రీడా పోటీల్లో పాల్గొన్న 200 క్రీడాకారులకు వ్యక్తిగత జెర్సీలను ఉచితంగా పంపిణీ చేశామని అన్నారు. కెపిఎల్ ఆర్గనైజర్లు భవిష్యత్తులో నిర్వహించే సీజన్లకు తమ




వంతు సహకారం తప్పకుండా ఉంటుందని అన్నారు.

**బుసనెల్లి సాయి కృష్ణ యాధిలో..**

కెపిఎల్ సీజన్-3 లో కబడ్డీ, క్రికెట్, వాలీబాల్ క్రీడా విజేతలకు అందజేసే బహుమతుల ప్రధానోత్సవానికి బుసనెల్లి ఆంజనేయులు ముందుకు వచ్చి వారి తమ్ముడు బుసనెల్లి సాయి కృష్ణ జ్ఞాపకార్థం టోర్నీ విజేతలకు బహుమతులను అందజేశారు. సంక్రాంతి పండుగ సందర్భం గా గ్రామంలో 4రోజుల పాటు జరిగిన క్రీడా వేడుక ముగింపు కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తెనుగు సునిత మైపాల్, ఉప సర్పంచ్ పెంటయ్య, వార్డు మెంబర్లు, కవిత ప్రభు, లక్ష్మీ సదానందం, మోహన్, రమాదేవి దుర్గయ్య, బాలక్రిష్ణ, శివచెందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురేష్ రావు, మాజీ ఎంపిటీసి బాలయ్య, యాదయ్య, దుర్గయ్య, యువ నాయకులు ప్రవీణ్, ఈశ్వర్, బాల్ రాజ్, రఘు, వహీద్, ఆంజనేయులు, మణికంఠ ఆర్గనైజర్లు బాలక్రిష్ణ, ప్రవీణ్, క్రిష్ణ, ప్రభు, వ్యాఖ్యాత వహీద్ తదితర యువకులు, క్రీడాకారులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# చేగుంటలో హత్య కేసు ఛేదన

- వివాదమే ప్రాణం తీసింది హత్య కేసులో నిందితుడి అరెస్ట్
- తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్



**తూప్రాన్ ప్రజా జ్యోతి జనవరి 17**


చేగుంట మండలం అనంతసాగర్ గ్రామ పరిధిలో జరిగిన హత్య కేసును చేగుంట పోలీసులు ఛేదించారు. ఈ ఘటనకు సంబంధించి నిందితుడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహేశ్ కుమార్ బర్మా ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం. జనవరి 15 మధ్యాహ్నం సుమారు 03.00 గంటల సమయంలో, అనంతసాగర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 33 పరిధిలో ఒక వ్యక్తి మృతదేహం గుర్తించబడిందని అన్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతుడి శరీరంపై గాయాల గుర్తులు కనిపించడంతో ఇది హత్యగా నిర్ధారించారు. ఈ ఘటనపై చేగుంట పోలీస్ స్టేషన్‌లో Cr. No. 22/2026, సెక్షన్ 103(1) బిఎన్ఎస్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు డిఎస్పి తెలిపారు. పాత పరిచయం.. వివాదమే హత్యకు కారణమని,దర్యాప్తులో భాగంగా పోలీసులు మృతుడి వద్ద లభించిన ఆధారాలను పరిశీలించారు. నిందితుడు, మృతుడికి మధ్య గతంలో పరిచయం ఉండగా, వారి మధ్య తలెత్తిన వివాదమే హత్యకు దారితీసినట్లు విచారణలో వెల్లడైందని, నిందితుడిని అదుపులోకి తీసుకుని విచారించగా, నేరానికి పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, కోర్టు 45 రోజుల పోలీస్ కస్టడీకి అనుమతి మంజూరు చేసిందని పోలీసులు తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని డిఎస్పి నరేందర్ గౌడ్ పేర్కొన్నారు.

# రామాయంపేట మున్సిపాలిటీ కోటలో కాంగ్రెస్ పాగా

- స్థానిక కాంగ్రెస్లో అనుభవాల నాయకులు
- పట్టణ అభివృద్ధి పనుల తో కాంగ్రెస్కు అవకాశాలు
- పదేళ్ల గత పాలనకు రామాయంపేట లో చుక్కెదురు
- చైర్మన్ పదవికి సరైన అవకాశం

**రామాయంపేట ప్రజా జ్యోతి జనవరి 17**

రామాయంపేటకు కాంగ్రెస్ పార్టీ రెండు దఫాలుగా అధికారానికి దూరమైంది చివరి సర్పంచ్ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూచింది. చవిచూచింది మొదటి మున్సిపల్ ఎన్నికల్లో అధికారానికి దూరమైంది. పదేళ్లుగా మండల ప్రజా పరిషత్ ఎన్నికల్లో అధికారం అందని ద్రాక్ష అయింది. టిఆర్ఎస్ ప్రభావంతో రామాయంపేట బి ఆర్ఎస్ పార్టీకి ఎదురు లేకుండా వ్యవసాయ కమిటీ లో కూడా అధికారానికి కాంగ్రెస్ పార్టీ నోచుకోలేదు టిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో అధికారం కోల్పోయిన తర్వాత రామాయపేట లో అనేక మార్పులు ముఖ్యంగా టిఆర్ఎస్ పార్టీలో చక్రం తిసిపిన నాయకులు మాజీ కౌన్సిలర్లు ముఖ్యమైన నాయకులు కూడా కాంగ్రెస్ పార్టీలోకి వల్లలు రావడం ఎమ్మెల్యే మెదక్ నియోజకవర్గంలో గెలవడం ముఖ్య నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడం పట్టణంలో గత బిఆర్ఎస్ పార్టీని నడిపిన నాయకులు కాంగ్రెస్ పార్టీకి అండగా రావడం ఇప్పుడు మున్సిపాలిటీ ఎన్నికలు కలిసొచ్చడం జరుగుతుందని




నిపుణులు అంటున్నారు. రామాయంపేట మండలంలోని కాక జిల్లా రాష్ట్ర స్థాయిలో కూడా ఎన్నికల్లో చక్రం తిప్పడం తాను నమ్ముకున్న పార్టీని గెలిపించడం ముగ్గురు ఎమ్మెల్యేలను టిడిపిలో ఉన్నప్పుడు ఎంపీ ని కూడా గెలిపించిన ఘనత ముఖ్యపాత్ర పోషించిన రాజకీయ చతురుడు అపరచ్యానికిడిగా సారాప్ యాదగిరి కాంగ్రెస్ పార్టీలో ఉండడం ఒక ముఖ్యమైన అంశం గత మున్సిపాలిటీ ఎన్నికల్లో బి ఆర్ఎస్కు అధికారం అతడే ముఖ్య కారణం, కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సంవత్సరాలుగా సేవ చేస్తూ యువజన నాయకత్వం నుంచి నేటి వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి మోనార్క్ గా ఉన్న సుప్రభాత్రావు గాలి నుంచి ఢిల్లీ వరకు కాంగ్రెస్ పార్టీకి గత 40 సంవత్సరాలుగా సేవాలాందిస్తున్నాడు మైనాపల్లి హనుమంత రావు కు నమ్మిన బంటుగా రోహిత్ రావ్ గెలుపులో ముఖ్యపాత్ర పోషించిన సుప్రభాత రావు ఉండడం కూడా కాంగ్రెస్కు కలిస్తే అదృష్టం. స్థితికారకుడు ప్రజలకు ప్రతి విషయంలో అండదండలు గా ఉండే ఏ కార్యక్రమం అయినా అవలీల గా నిర్వహించడం అందరికీ నమ్మకస్తుడిగా రామాయంపేట రాజకీయానికి అతని ఒక నిస్వార్ధపరుడు గజవాడ నాగరాజు గతంలో కౌన్సిలర్ గా కాక అన్ని రకాలుగా తన వార్డు ప్రజలకే కాకుండా పేట మండల పట్టణ ప్రజలకు కూడా విశ్వాసపరుడు. ఓసి జనరల్ లో కాంగ్రెస్ చైర్మన్ పదవికి గజవాడ నాగరాజు ముందుండడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ కళు ్య మూసుకొని అతనికి కట్టబెట్టవచ్చు అదే జరిగితే కాంగ్రెస్ పార్టీ రామాయంపేట మున్సిపల్ కోటలో వేసినట్లేనని రాజకీయ పరిశోధకులు అంటున్నారు.